క్లుప్తంగా

రైతులకు యూరియా పంపిణీ

పాలకుర్తి: మండల పరిధిలోని కన్నాల సింగిల్ విండో, పుట్నూర్ డీసీఎంఎస్ ద్వారా రైతులకు సోమవారం యూరియా పంపిణీ చేసినట్లు ఏవో బండి ప్రమోద్‌కుమార్ తెలిపారు. రాణాపూర్, ఎల్కలపల్లి, కన్నాల, పుట్నూర్, గుడిపల్లి గ్రామాల పరిధిలోని రైతులకు మొత్తం 60 టన్నులు(1,330 బస్తాలు) అందజేశామన్నారు.

రుద్రాభిషేకం

జూలపల్లి: శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ఆలయ అర్చకుడు ఉద్దండ నవీన్ రుద్రాభిషేకం, పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

రేపు దుకాణాలకు వేలం పాట

పెద్దపల్లిరూరల్: దేవునిపల్లిలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆవరణలో జరిగే జాతర ఉత్సవాల్లో టెంకాయలు, లడ్డు, పులిహోర ప్రసాదం, పేలాలు, పుట్నాలు అమ్ముకునేందుకు ఈనెల 24న బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో ముద్దసాని శంకరయ్య తెలిపారు.

కాల్వశ్రీరాంపూర్‌లో భారీ వర్షం

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో కుండపోత వాన పడింది. పగలంతా ఎండ ఉండగా.. సాయంత్రం వర్షం కురిసింది. వానతో మహిళలు బతుకమ్మ ఆడేందుకు అంతరాయం కలిగింది.

మీ సేవలు వెలకట్టలేనివి

జ్యోతినగర్: రామగుండం కార్పొరేషన్ పరిధి ఒకటో డివిజన్‌లో వివిధ విభాగాల్లో పని చేస్తున్న మున్సిపల్, ఎన్‌పీడీసీఎల్ సిబ్బందికి దసరా పండుగ సందర్భంగా ఒకటో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మడిపెల్లి మల్లేశ్ నూతన దుస్తులతోపాటు కొంత నగదును కానుకగా అందించారు. నిత్యం ప్రజాసేవలో ఉండే మున్సిపల్, ఎన్‌పీడీసీఎల్ సిబ్బంది సేవలు వెలకట్టలేనివని అన్నారు.

మదర్ థెరిసా అవార్డు ప్రదానం

కమాన్‌పూర్: మండల కేంద్రానికి చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షుడు నారగోని సతీశ్ గౌడ్ మదర్ థెరిసా జాతీయ సేవ అవార్డును అందుకున్నారు. హెల్పింగ్ హ్యాండ్స్ పేరుతో ఆపదలో ఉన్న ఎంతోమందికి చేస్తున్న ఆర్థిక సాయాలను గుర్తించిన వసుంధర విజ్ఞాన వికాస మండలి వైద్యుల గ్లోబల్ ఫౌండేషన్ అవార్డుకు ఎంపిక చేసింది. సోమవారం హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ భాషా సంస్కృతిక శాఖా సంచాలకులు ఏనుగు నరసింహారెడ్డి, నామోజు బాలచారి సాహిత్య అకాడమీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, వైద్యుల మధుకర్ చేతుల మీదుగా అందుకున్నారు.

ఆర్థిక సాయం

గోదావరిఖనిటౌన్: స్థానిక ఫైవింక్లయిన్‌లో నివాసముండే ఆటో డ్రైవర్ చిగురు మధు ఇటీవల పక్షవాతానికి గురవ్వడంతో కుటుంబ పోషణ భారమైంది. విషయం తెలుసుకున్న వీహెచ్‌ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు వ్యాల్ల హరీశ్‌రెడ్డి రూ.10వేల చెక్కును మధు నివాసంలో అందజేశారు.

ఆసరా పింఛన్లు పెంచాలి

ఓదెల: ప్రభుత్వం ఆసరా పింఛన్లు పెంచాలని ఎమ్మార్పీఎస్, సీపీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం నాంసానిపల్లె, జీలకుంట, కనగర్తి గ్రామాల్లోని కార్యదర్శులకు వినతిపత్రం అందజేశారు.

కార్యవర్గం ఎన్నిక

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని పొట్యాల గ్రామ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) నూతన గ్రామ కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మిల్కూరి విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా చిత్తారి మల్లేశ్, కోశాధికారిగా వేల్పుల రాజేశ్‌కుమార్, గజెల్లి నర్సయ్య, సహాయ కార్యదర్శులుగా వేల్పుల మాణిక్యం, వేల్పుల పోశయ్య, సభ్యులు ఎన్నికయ్యారు.

నియామకం

గోదావరిఖని: సీఐటీయూ అనుబంధ తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రయివేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు రాష్ట్ర కార్యదర్శిగా వేల్పుల కుమారస్వామి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జాతీయ ప్రధాన కార్యదర్శి జీవన్‌సాహు తెలిపారు.

ఉచిత వైద్యశిబిరం

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలోని గాయత్రి విద్యానికేతన్ పాఠశాల ఆవరణలో సోమవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. గుండె సంబంధిత పరీక్షలు 2డి ఎకో, ఈసీజీ, బీపీ, షుగర్ పరీక్షలు చేశారు. కరస్పాండెంట్ రజనీదేవి, పూదరి దత్తాగౌడ్, రాజ్‌కుమార్, విష్ణు, ప్రిన్సిపాల్ విజయ్ తదితరులున్నారు.

పరామర్శ

రామగుండం: పట్టణానికి చెందిన సినీ, మిమిక్రీ ఆర్టిస్టు శివారెడ్డి తన బాల్య మిత్రుల కుటుంబ సభ్యులను సోమవారం పరామర్శించారు. రామగుండంలోని తన బాల్య మిత్రుడు బాణాల తిరుమలాచారి మాతృమూర్తి చిత్రపటానికి నివాళి అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. మరో మిత్రుడు గుంటి శ్రీనివాస్ తండ్రి రాజమల్లు(సీనియర్ తాపీమేస్త్రీ) చిత్రపటానికి నివాళి అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.



పాట పాడుతూ ఆడుతాం



సుల్తానాబాద్: మా కాలనీలో ఇప్పటికీ పాట పాడుతూ ఆట ఆడుతాం. ప్రాచీన కాలం నుంచి వస్తున్న బతుకమ్మ ఆటను ఆధునిక పోకడలకు పోకుండా ఆడుతాం. అందరం కలిసి ముందుకు సాగడం ఆనందాన్నిస్తుంది. కానీ నేటి తరం మాలా ఆడడం లేదు. ఇప్పటికైనా మార్పు రావాలి.

– అల్లంకి భాగ్యలక్ష్మి, సుల్తానాబాద్

ఇంటిల్లిపాది సంబరం



బతుకమ్మ ఆట అంటేనే ఇంటిల్లిపాది సంబరంగా జరుపుకునే పండుగ. ప్రపంచంలో పూల పండుగ ఎక్కడా లేదు. రాష్ట్రంలోనే ఉండడంతో వివిధ ప్రాంతాల్లో ఉన్న బంధువులు ఇంటికొస్తరు. అందరం కలిసి బతుకమ్మ ఆడి పాడి కోలాటమాడడంతో వ్యాయామం సైతం అవుతుంది.

– భూసారపు రాజేశ్వరి, ధూళికట్ట, ఎలిగేడు మండలం

అడవికి పోయి..



సద్దుల బతుకమ్మ వచ్చిందంటే వారం రోజుల ముందు నుంచే చేన్ల పొంటి చెలకల పొంటి తిరిగి గునకపూలు మోపులు కట్టుకొని వచ్చేటోళ్లం. మగవారు తంగేడు పువ్వు కోసం అడవికి పోయేటోళ్లు. రంగులు తెచ్చుకునేటోళ్లం. పాటలు పాడితే ఊరంతా వినవచ్చేది. వాగుకు పోయి రాత్రి దాకా బతుకమ్మ ఆడేది.

– మునుకు లక్ష్మి, ఉషనపల్లి

- ప్రజావాణిలో జిల్లావాసుల ఆవేదన
- వినతులు స్వీకరించిన అడిషనల్ కలెక్టర్ వేణు

గోడు విని గోస తీర్చండి

- మా ఊరిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుట్టూ పెరిగిన పిచ్చిమొక్కలు తొలగించాలి.
  – సత్యనారాయణ, రాఘవాపూర్, పెద్దపల్లి
- నేను దివ్యాంగురాలిని. నాకు ఏదైనా ఉపాధి అవకాశం కల్పించండి.
  – కీర్తి సరిత, సుల్తానాబాద్

పెద్దపల్లిరూరల్: జిల్లాలోని పలు మండలాలు, మారుమూల గ్రామాల నుంచి తరలివచ్చిన ప్రజలు సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి ద్వారా అడిషనల్ కలెక్టర్ వేణుకు వివిధ సమస్యలపై వినతులు అందించారు. వాటిని సత్వరం పరిష్కరించాలని ఆయన ఆదేశించారు.



వినతులు స్వీకరిస్తున్న అడిషనల్ కలెక్టర్ వేణు

కార్డు పునరుద్ధరించాలి



మేము దళిత వర్గానికి చెందిన పేదలం. మొన్నటిదాకా అంత్యోదయ అన్నయోజన కార్డు ఉండేది. అధికారులు తొలగించారు. ఇలా ఎందుకు చేశారో అర్థం కావడం లేదు. వృద్ధులం. అంత్యోదయ కార్డు పునరుద్ధరించాలి.

– సంద్ర లింగయ్య-కొమురమ్మ, రేగడిమద్దికుంట

మురుగుతో ఇబ్బంది



పెద్దపల్లిలోని 21వ వార్డులో సీసీ రోడ్డు, డ్రైనేజీల్లేవు. ఇళ్ల నుంచి వెలువడే మురుగు నీరు జనావాసాల్లో నిలిచి దుర్వాసన వస్తున్నది. వ్యాధుల బారిన పడుతున్నాం. డ్రైనేజీ నిర్మించి సమస్య పరిష్కరించాలి.

– కొమ్ము జగన్, అంజనేయులు, లక్ష్మీగణపతినగర్ కాలనీ

ఆస్తి ఇవ్వడం లేదు



మేము ముగ్గురం అక్కాచెల్లెళ్లం. ఇద్దరు అక్కలు పెళ్లి చేసుకుని అత్తగారిళ్లకు వెళ్లిపోయారు. నా వివాహం కోసం దాచిన డబ్బు తీసుకున్నరు. అమ్మానాన్న సంపాదించిన ఆస్తిలో నాకు వాటా ఇవ్వకుండా బెదిరిస్తున్నరు. అధికారులే సాయం చేయాలె.

– ప్రత్యూష, రామకృష్ణాపూర్

పింఛన్ ఇప్పించాలె



మాది పేద కుటుంబం. దివ్యాంగురాలిని. తొమ్మిదేళ్లకింద మా ఆయన రాజమల్లు చనిపోయాడు. దివ్యాంగుల పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్న. ఆఫీసు చుట్టూ తిరుగుతున్న. మంజూరు చేయాలె.

– దాంక నర్సమ్మ, మంగపేట

ఉద్యోగం ఇప్పించండి



ఉపాధి లేదు. కుటుంబ పోషణ కష్టంగా ఉంది. వారధిలో నా పేరు రిజిస్ట్రేషన్ చేసుకున్న. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగావకాశం కల్పించాలి.

– బెజ్జాల సుదర్శనం, మొట్లపల్లి

గ్రౌండ్‌ఫ్లోర్‌లో ఇవ్వండి



నాకు డబుల్ బెడ్రూమ్ ఇల్లు మంజూరైంది. పైఅంతస్తులో ఇచ్చిండ్రు. రోడ్డు ప్రమాదంలో యా ఆయన కాలు విరిగింది. పైఅంతస్తుకు వెళ్లి రావడం కష్టం. మానవతా దృక్పథంతో గ్రౌండ్ ఫ్లోర్ ఇల్లు ఇప్పించండి.

– పర్వీన్, కుతుబుల్లా, లబ్ధిదారు, పెద్దపల్లి



బస్టాప్ శుభ్రం చేస్తున్న డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి

చీపురు పట్టి.. రోడ్లను శుభ్రం చేసి..

కోల్‌సిటీ: స్వచ్ఛతా హీ సేవా లక్ష్య సాధనలో భాగంగా బల్దియా డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి సోమవారం లింగాపూర్ ఎక్స్ రోడ్డులో రోడ్లు, బస్టాప్‌లు, పరిసరాలను చీపురుతో శుభ్రం చేశారు. అనంతరం స్థానికులతో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ సంపత్, ఆర్ఐ శంకర్‌రావు, ఎన్విర్నామెంట్ ఇంజినీర్ మధుకర్‌తోపాటు ఎకోవారియర్స్ సంస్థ ప్రతినిధులు శివకృష్ణ, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎడ్లబండ్ల ప్రదర్శన

పాలకుర్తి: సేవా పక్వాడా అభియాన్‌లో భాగంగా బీజేపీ నేత కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో కుక్కలగూడూరులో ఎడ్లబండ్లతో అభినందన యాత్ర నిర్వహించారు. నాయకులు బొద్దు రాయమల్లు, గోపు రామయ్య, కంకటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు వైద్య సేవలు

పెద్దపల్లిరూరల్: సఫాయిమిత్ర సురక్షా శిబిరంలో గౌరెడ్డిపేటలోని పారిశుధ్య, పంచాయతీ సిబ్బందికి సోమవారం వైద్య సేవలు అందించామని డీఆర్డీవో కాళిందిని తెలిపారు.

సింగరేణి వార్తలు

బోనస్ ఇప్పించిన ఘనత ఐఎన్‌టీయూసీదే..

రామగిరి: సింగరేణి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కాంట్రాక్టు కార్మికులకు బోనస్ ఇప్పించిన ఘనత ఐఎన్‌టీయూసీదేనని కాంట్రాక్టు కార్మిక సంఘం ఆర్జీ–3 ఏరియా ఉపాధ్యక్షుడు ఉడుత శంకర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు కార్మికులకు రూ.5,500 బోనస్ ప్రకటించిన సందర్భంగా సోమవారం ఆర్జీ–3 ఏరియా ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బందితో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. ఆర్జీ–3 సెక్రటరీ శ్రీరాముల కుమార్‌యాదవ్ పాల్గొన్నారు.



క్షీరాభిషేకం చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు

ఐఎన్టీయూసీతోనే సమస్యల పరిష్కారం

జ్యోతినగర్: ఎన్టీపీసీ సంస్థ ఉద్యోగుల మెరుగైన వేతన సవరణ ఒప్పందం, ఉద్యోగుల సమస్యలు ఐఎన్‌టీయూసీ అనుబంధ ఎన్టీపీసీ మజ్దూర్ యూనియన్ గెలుపుతోనే పరిష్కారమవుతాయని ఎన్టీపీసీ ఎన్ఆర్సీ సభ్యుడు, ఐఎన్‌టీయూసీ జాతీయ సీనియర్ కార్యదర్శి బాబర్ సలీంపాషా అన్నారు. సోమవారం ప్రాజెక్టు మెయిన్ గేట్ వద్ద ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు గుర్తింపు సంఘం ఎన్నికలను పురస్కరించుకొని నిర్వహించిన గేట్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. బీఎంఎస్ అంటే ఉద్యోగులకు వ్యతిరేకమని అందరికీ తెలుసన్నారు. ఈనెల 25న జరగనున్న గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఓటేసి గెలిపించాలని ఉద్యోగులను కోరారు. ఉద్యోగ గుర్తింపు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి ఆరెపల్లి రాజేశ్వర్, ఐఎన్‌టీయూసీ సీనియర్ నాయకులు ముక్క సుదర్శన్, నర్సయ్య, కమలాకర్‌రావు, మల్లారెడ్డి, బొద్దున రాజేశం, జిల్లా అధ్యక్షుడు భూమల్ల చందర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బాబర్ సలీంపాషా



ఫెర్టిలైజర్‌సిటీ: రాజరాజేశ్వరస్వామి ఆలయంలో భవాని దీక్ష తీసుకుంటున్న భక్తులు



గోదావరిఖని: దుర్గామాత మండపం పరిశీలిస్తున్న ఏసీపీ రమేశ్



మంథనిలో పూజలు చేస్తున్న మాజీ ఉప సర్పంచ్ దంపతులు భాగ్యలక్ష్మి-తిరుపతి

కొలువుదీరిన అమ్మవారు

9 రోజులపాటు భక్తిశ్రద్ధలతో జరుపుకునే దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. మండప నిర్వాహకులు దుర్గాదేవిని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అమ్మవారిని దర్శించి మొక్కులు చెల్లించుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



యైటింక్లయిన్‌కాలనీ: పూజల్లో పాల్గొన్న భక్తులు



కాల్వశ్రీరాంపూర్‌లో స్వాముల పూజలు



ధర్మారం: మాల వేసుకుంటున్న భక్తులు



సుల్తానాబాద్‌లో పూజలు చేస్తున్న భక్తులు



ఎలిగేడు: ధూళికట్టలో..

నేటి పెట్టుబడి.. భావితరాలకు మార్గదర్శకం

జ్యోతినగర్: ప్రస్తుత ఆధునిక యుగంలో నాణ్యమైన జీవితం గడపాలంటే గేటెడ్ కమ్యూనిటీలో హౌస్ కొనుగోలు చేయడం, పెట్టుబడులతో భావితరాలకు మార్గదర్శకంగా నిలవడం అనివార్యమైందని హెచ్ఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీహెచ్ ఉపేందర్ అన్నారు. సోమవారం నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఎరోవా ఎటిర్నో గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్‌లో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మేనేజింగ్ డైరెక్టర్ పుప్పాల విక్రమసింహారావు, అభినందన్‌రావు, రామారావు, బేతి ప్రభాకర్‌రావు, సాగి కిషన్‌రావు, సాంబమూర్తి, బొడిగ భరత్‌గౌడ్, లక్ష్మణరావు, కమల్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉపేందర్

బతుకమ్మకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు

సుల్తానాబాద్: సంస్కృతీసంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే తెలంగాణ బతుకమ్మకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు లభించిందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి.నరేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం సుల్తానాబాద్‌లోని అల్ఫోర్స్ పాఠశాలలో ముందస్తు దసరా, సద్దుల బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. జమ్మి పూజతోపాటు రావణ దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బతుకమ్మలను మధ్యలో పెట్టి మహిళలు, పిల్లలు ఆడారు. ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సుల్తానాబాద్‌లో బతుకమ్మతో నరేందర్‌రెడ్డి

ఖండాంతరాల్లో బతుకమ్మ వేడుకలు

కాల్వశ్రీరాంపూర్: ఖండాంతరాల్లో ఉన్న తెలుగు ప్రజల పండుగ వేడుకలు, సంప్రదాయాలు, సందడి అద్వితీయం. అమెరికా లూసియానా రాష్ట్రం లఫాయెత్ సిటీలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల మహిళలు ఎంగిలి పూల బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.



ట్రినిటిలో ఎన్‌సీసీ రైజింగ్ డే

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి ట్రినిటి డిగ్రీ, పీజీ కళాశాలలో సోమవారం ఎన్‌సీసీ రైజింగ్ డే(సబ్ యూనిట్) వైభవంగా జరుపుకున్నారు. ఎన్‌సీసీ కెడెట్లు ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ కలిగి ఉంటారని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. కెడెట్ల పరేడ్, పలు ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. లెఫ్టినెంట్ కల్నల్ ఏకే జయంత, సుబేదార్ మేజర్ సాగర్‌సింగ్‌ను మనోహర్‌రెడ్డి సత్కరించారు. ప్రిన్సిపాల్ నీతారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రాంచందర్, ఎన్‌సీసీ ఇన్‌స్ట్రక్టర్ సతీశ్, కేర్‌టేకర్ వెంకటేశ్ తదితరులున్నారు. సమాజంలోని ప్రతీ పౌరుడు సీపీఆర్ పద్ధతిపై కనీస అవగాహన కలిగి ఉండాలని ట్రినిటి ఇంజనీరింగ్ కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అశోక్‌కుమార్, వైద్యుడు దీక్షిత్ అన్నారు. పెద్దపల్లిలోని ట్రినిటి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో సీపీఆర్‌పై అధ్యాపకులు, విద్యార్థులకు శిక్షణ నిచ్చారు. జనరల్ ఫిజిషియన్ డాక్టర్ లోకేశ్ సీజనల్ వ్యాధులు, నివారణ పద్ధతులపై అవగాహన కల్పించారు.



బ్యూటీ అండ్ వెల్‌నెస్‌పై శిక్షణ

పెద్దపల్లిరూరల్/కాల్వశ్రీరాంపూర్: విద్యార్థినులకు సోమవారం పెద్దపల్లిలో బ్యూటీ అండ్ వెల్‌నెస్ ఇంటర్న్‌షిప్‌పై ట్రైనర్ సునీత శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ పది రోజులపాటు ఉంటుందన్నారు. విద్యార్థులు పుస్తకాలకే పరిమితం కాకుండా శిక్షణ పొందడం వల్ల మానసిక స్థయిర్యాన్ని పొందగలుగుతారని అన్నారు. కోఆర్డినేటర్ సంధ్య, వైస్ ప్రిన్సిపాల్ ఆకుల రమేశ్ తదితరులున్నారు.



సరస్వతి శిశుమందిర్‌లో..



పెద్దపల్లిరూరల్: పట్టణంలోని శ్రీసరస్వతి శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో సోమవారం లయన్స్ క్లబ్ జిల్లా కోఆర్డినేటర్ సుష్మ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఉత్తమ బతుకమ్మలను ఎంపిక చేసి బహుమతులందించారు. క్లబ్ చైర్మన్ శశాంక్, జైపాల్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, రాంకిషన్, వంశీరాజ్, అనిత, రాజగోపాల్ తదితరులున్నారు.

నిమజ్జనానికి ఇబ్బందులు రానివ్వం



పనులు పర్యవేక్షిస్తున్న మున్సిపల్ కమిషనర్

సుల్తానాబాద్: బతుకమ్మ నిమజ్జనానికి మహిళలకు ఇబ్బందులు కలగనివ్వకుండా ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ రమేశ్ తెలిపారు. సోమవారం సుల్తానాబాద్ చెరువు కట్ట వద్ద పిచ్చి మొక్కలు, గడ్డిని మున్సిపల్ కార్మికులతో తీయించారు. ప్రత్యేక అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటించాలి

కోల్‌సిటీ: వీధుల్లో ఆహార పదార్థాలు తయారు చేసి విక్రయించేవారు పరిశుభ్రత, సురక్షిత విధానాలు పాటించాలని రామగుండం నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతీప్రసాద్ అన్నారు. లోక్ కల్యాణ్ మేళాలో భాగంగా నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం చిరు వ్యాపారులకు భారత ఆహార భద్రత, ప్రమాణాల సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఏ) రూపొందించిన నియమావళిపై మెప్మా ఆధ్వర్యంలో ట్రెయినర్ ఈశ్వర భరద్వాజ్‌తో అవగాహన కల్పించారు. నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, మెప్మా డీఎంసీ మౌనిక, సీవోలు ఊర్మిళ, శ్వేత, ప్రియదర్శిని, శమంత తదితరులు పాల్గొన్నారు.



పవర్ పాయింట్ ప్రజెంటేషన్ వీక్షిస్తున్న అడిషనల్, డిప్యూటీ కమిషనర్లు

ఏరియా ఆసుపత్రి పనితీరుపై సమీక్ష సమావేశం

గోదావరిఖని: ఏరియా సింగరేణి ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు, వసతులపై సోమవారం చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్‌రాజ్‌కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏరియా హాస్పిటల్‌లో క్యాథ్ ల్యాబ్ ఏర్పాటు, డాక్టర్ల కొరత, హాస్పిటల్ స్టాఫ్ పరిస్థితి, ఇతర సమస్యలపై చర్చించారు. హాస్పిటల్‌లో మాడ్యులర్ కిచన్ ఏర్పాటు, పేషెంట్లకు అందిస్తున్న డైట్‌ప్లాన్ మెరుగుపర్చేందుకు చేపట్టాల్సిన తీరుపై రివ్యూ జరిపారు. సీఎంవోను ఆర్జీవన్ జీఎం లలిత్‌కుమార్ సన్మానించారు. అధికారులు ముప్పిడి రవీందర్‌రెడ్డి, వరప్రసాద్, వీరారెడ్డి, రాజు, మోహన్‌రావు, బ్రహ్మాజీ, సాంబశివరావు పాల్గొన్నారు.

ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం

పెద్దపల్లిరూరల్: పేద, మధ్యతరగతి ప్రజలకు మేలు కలిగేలా జీఎస్టీ బచత్ ఉత్సవ్ మొదలైందని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం అన్నారు. పెద్దపల్లిలోని జెండా కూడలిలో సోమవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పార్టీ నేతలతో కలిసి క్షీరాభిషేకం నిర్వహించి మాట్లాడారు. మౌతం నర్సింగం, అక్కెపల్లి క్రాంతికుమార్, శివంగారి సతీశ్, మనోహర్, కరుణాకర్, సంతోష్, విజయ్, కృష్ణ, రమేశ్ తదితరులున్నారు.

ధర్మారం: కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజలపై భారం పడకుండా జీఎస్టీని తగ్గించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలో సోమవారం రాత్రి ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. బీజేపీ నాయకులు చౌరస్తాలో టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. మెడవేని శ్రీనివాస్, సందనవేని లక్ష్మణ్, సురకంటి తిరుపతిరెడ్డి, దేవి రాజలింగు, కొలిపాక మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

కోల్‌సిటీ: స్థానిక శ్రీనగర్‌కాలనీలోని ఎల్ఐసీ కార్యాలయం ఆవరణలో సోమవారం ఏజెంట్ల సమాఖ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఏజెంట్ల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కటకం సతీశ్ మాట్లాడుతూ.. జీఎస్టీని వ్యతిరేకిస్తూ ఎనిమిదేళ్లుగా శాంతియుత ధర్నాలు చేపట్టినట్లు తెలిపారు. గోపతి మల్లేశ్, అంబాల బాబు, రమణారావు, చింతల శ్రీనివాస్ పాల్గొన్నారు.